19-02-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - నేను సదా వాణి నుండి అతీతముగా ఉంటాను, నేను పిల్లలైన మిమ్మల్ని ఉపరామంగా చేసేందుకు వచ్చాను, ఇప్పుడు మీ అందరిదీ వానప్రస్థావస్థ, ఇప్పుడు వాణి నుండి అతీతముగా ఇంటికి వెళ్ళాలి"

ప్రశ్న:- మంచి పురుషార్థీ విద్యార్థులు అని ఎవరిని అంటారు? వారి ముఖ్యమైన గుర్తులను వినిపించండి?

జవాబు:- ఎవరికైతే తమతో తమకు మాట్లాడుకోవడం వచ్చో, ఎవరైతే చదువును సూక్ష్మంగా చదువుతారో, వారు మంచి పురుషార్థీ విద్యార్థులు. పురుషార్థీ విద్యార్థులు సదా తమను తాము చెక్ చేసుకుంటూ ఉంటారు - నాలో ఎటువంటి అసురీ స్వభావము లేదు కదా? దైవీ గుణాలను ఎంతవరకు ధారణ చేసాను? వారు తమ రిజిస్టర్ను ఉంచుకుంటారు - సోదర దృష్టి సదా ఉంటుందా? వికారీ ఆలోచనలైతే నడవడం లేదు కదా? అని.

ఓం శాంతి. ఎవరెవరైతే వాణి నుండి అతీతంగా వెళ్ళేందుకు అనగా ఇంటికి వెళ్ళేందుకు పురుషార్థము చేస్తున్నారో, ఆ ఆత్మిక పిల్లలకు తండ్రి చెప్తున్నారు. అది ఆత్మలందరి యొక్క ఇల్లు. ఇప్పుడు మేము ఈ శరీరాన్ని వదిలి ఇంటికి వెళ్ళాలి అని మీరు భావిస్తారు. తండ్రి అంటారు - మిమ్మల్ని ఇంటికి తీసుకువెళ్ళేందుకు నేను వచ్చాను, అందుకే ఈ దేహము మరియు దేహ సంబంధాల నుండి ఉపరామంగా అవ్వాలి. ఇది ఛీ-ఛీ ప్రపంచము. ఇప్పుడు మనం తిరిగి వెళ్ళాలి అని కూడా ఆత్మకు తెలుసు. పావనంగా తయారుచేయడానికి తండ్రి వచ్చారు. మళ్ళీ మనం పావన ప్రపంచంలోకి వెళ్ళాలి. ఈ విధంగా లోలోపల విచార సాగర మథనము జరగాలి. ఇంకెవరికీ ఇటువంటి ఆలోచనలు రావు. మీరు ఏమని భావిస్తారంటే - మేము స్వయంగా మా ఇష్టపూర్వకంగా ఈ శరీరాన్ని వదిలి మా ఇంటికి వెళ్ళి, మళ్ళీ కొత్త పవిత్ర సంబంధంలోకి, కొత్త ప్రపంచంలోకి వస్తాము. ఈ స్మృతి కూడా చాలా కొద్దిమందికే ఉంటుంది. తండ్రి అంటారు - చిన్నవారు, పెద్దవారు, వృద్ధులు మొదలైనవారందరూ తిరిగి వెళ్ళాలి, మళ్ళీ కొత్త ప్రపంచపు పావన సంబంధములోకి రావాలి. ఇప్పుడు మనం ఇంటికి వెళ్ళేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నామని ఘడియ-ఘడియ బుద్ధిలోకి రావాలి. ఎవరు చేస్తారో, వారే తోడుగా వెళ్తారు. ఇప్పుడు ఎవరైతే ఈశ్వరార్థము చేస్తారో, వారు వెళ్ళి కొత్త ప్రపంచములో పదమాపదమపతులుగా అవుతారు. ఇక్కడి మనుష్యులైతే ఈ పాత ప్రపంచంలో ఇన్ డైరెక్ట్ (పరోక్షం) గా చేస్తారు. ఈశ్వరుడు దీని యొక్క ఫలాన్ని ఇస్తారు అని భావిస్తారు. తండ్రి అర్థం చేయిస్తారు, మీకు అల్పకాలికమైన క్షణభంగురమైన ఫలము లభిస్తుంది. ఇప్పుడు నేను వచ్చాను, ఇప్పుడు మీరు ఏదైతే ఇస్తారో దానికి మీకు 21 జన్మల కొరకు పదమాలుగా అయి లభిస్తుంది అని మీకు సలహాను ఇస్తాను. పెద్ద ఇంటికి వెళ్ళి జన్మ తీసుకుంటాము, మేమైతే నారాయణునిగా లేక లక్ష్మిగా అవుతాము అని మీరు భావిస్తారు. మరి అంతటి శ్రమ చేయాలి కదా. మనం ఈ పాత ఛీ-ఛీ ప్రపంచం నుండి వెళ్ళేందుకు ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ పాత ప్రపంచాన్ని, పాత శరీరాన్ని విడిచిపెట్టాలి. మీరు ఎలా తయారై ఉండాలంటే, చివరి సమయంలో ఇంకెవరూ గుర్తుకురాకూడదు. ఒకవేళ పాత ప్రపంచము లేక మిత్ర సంబంధీకులు మొదలైనవారు గుర్తొచ్చినట్లయితే గతి ఏమవుతుంది? అంతిమ సమయంలో ఎవరైతే స్త్రీని స్మరిస్తారో... అని మీరు అంటారు కదా. అందుకే తండ్రిని ఫాలో చేయాలి. బాబా వృద్ధులు కావున ఈ శరీరాన్ని విడిచిపెట్టాల్సిందే అని వారు భావిస్తున్నారు అని కాదు. అలా కాదు, మీరందరూ వృద్ధులే. అందరిదీ వానప్రస్థావస్థయే. అందరూ తిరిగి వెళ్ళాల్సిందే, అందుకే తండ్రి అంటారు - ఈ పాత ప్రపంచం నుండి బుద్ధియోగాన్ని తెంచివేయండి, ఇప్పుడు మన ఇంటికి వెళ్ళాలి. అప్పుడు ఎంత సమయం అక్కడ ఉండాల్సి వస్తే అంత సమయం ఉంటారు. పాత్ర ఎంత చివర్లో ఉంటుందో, అంత ఆలస్యంగా శరీరాన్ని ధారణ చేసి పాత్రను అభినయిస్తారు. కొందరైతే 5,000 సంవత్సరాలకు 100 సంవత్సరాలు తక్కువ వరకు కూడా శాంతిధామంలోనే ఉంటారు. వారు చివర్లో వస్తారు. ఏ విధంగా కాశీలో కత్తుల బావిలోకి దూకుతారు, తద్వారా పాపాలన్నీ వెంటనే సమాప్తమవుతాయి, అలాగే చివర్లో వచ్చే వారిలో పాపాలేముంటాయి! వారు వస్తారు, వెళ్ళిపోతారు. ఇకపోతే మోక్షము ఎవ్వరికీ లభించదు. అక్కడ ఉండి ఏం చేస్తారు. పాత్రనైతే తప్పకుండా అభినయించాల్సిందే. మీకైతే ప్రారంభంలో వచ్చే పాత్ర ఉంది. కావున తండ్రి అంటారు - పిల్లలూ, ఈ పాత ప్రపంచాన్ని మర్చిపోతూ ఉండండి. ఇప్పుడిక వెళ్ళాలి, 84 జన్మల పాత్ర పూర్తయ్యింది. మీరు పతితులుగా అయిపోయారు. ఇప్పుడు మళ్ళీ స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి. దైవీ గుణాలను కూడా ధారణ చేయండి.

తండ్రి అర్థం చేయిస్తారు - పిల్లలూ, మిమ్మల్ని మీరు చెక్ చేసుకోండి - నాలో ఏ విధమైన అసురీ స్వభావము లేదు కదా అని. మీ స్వభావము దైవత్వం కలదిగా ఉండాలి. దాని కొరకు చార్టును పెట్టుకున్నట్లయితే పక్కా అవుతూ ఉంటారు.

కానీ మాయ ఎటువంటిదంటే అది చార్టు పెట్టనివ్వదు. 2-4 రోజులు పెట్టి వదిలివేస్తారు ఎందుకంటే భాగ్యంలో లేదు. భాగ్యంలో ఉన్నట్లయితే చాలా బాగా రిజిస్టర్ను పెట్టుకుంటారు. స్కూల్లో రిజిస్టర్ను తప్పకుండా పెడతారు. ఇక్కడ కూడా అన్ని సెంటర్లలోనూ అందరి చార్టు, రిజిస్టర్‌ఉంచాలి. మళ్ళీ చూసుకోవాలి - నేను రోజు వెళ్తున్నానా? దైవీ గుణాలను ధారణ చేస్తున్నానా అని. సోదరీ-సోదరుల సంబంధం కన్నా ఇంకా ఉన్నతంలోకి వెళ్ళాలి. కేవలం ఆత్మికమైన సోదర దృష్టి ఉండాలి. నేను ఆత్మను. ఎవ్వరి దృష్టి అశుద్ధంగా ఉండకూడదు. మీరు బ్రహ్మాకుమారులు-బ్రహ్మాకుమారీలు కాబట్టి సోదరీ-సోదరుల సంబంధం ఉంది. అందరూ ఒక్క తండ్రి పిల్లలు. ఈ సంగమయుగంలోనే సోదరీ-సోదరుల సంబంధంలో ఉంటారు. అప్పుడు వికారీ దృష్టి సమాప్తమైపోతుంది. ఒక్క తండ్రినే స్మృతి చేయాలి. వాణి నుండి కూడా అతీతంగా వెళ్ళాలి. ఈ విధంగా మీతో మీరు మాట్లాడడమే సూక్ష్మమైన చదువు, ఇందులో శబ్దం చేసే అవసరం లేదు. పిల్లలకు అర్థం చేయించేందుకు ఇలా శబ్దంలోకి రావలసి వస్తుంది. వాణి నుండి అతీతంగా వెళ్ళేందుకు కూడా అర్థం చేయించవలసి ఉంటుంది. ఇప్పుడిక తిరిగి వెళ్ళాలి. తండ్రిని ఏమని పిలిచారంటే - మీరు రండి, మమ్మల్ని మీతో పాటు తీసుకువెళ్ళండి. మేము పతితులుగా ఉన్నాము, మేము తిరిగి వెళ్ళలేము అని. పతిత ప్రపంచంలో ఇప్పుడు పావనులుగా ఎవరు తయారుచేయాలి! సాధువులు-సన్యాసులు మొదలైనవారు ఎవరూ పావనంగా తయారుచేయలేరు. పావనంగా అయ్యేందుకు వారు స్వయమే గంగా స్నానాలు చేస్తారు. వారికి తండ్రి గురించి తెలియదు. ఎవరైతే కల్ప పూర్వం తెలుసుకున్నారో, వారే ఇప్పుడు పురుషార్థం చేస్తున్నారు. ఈ పురుషార్థము కూడా తండ్రి తప్ప ఇంకెవరూ చేయించలేరు. తండ్రే అందరికన్నా ఉన్నతమైనవారు. ఇటువంటి తండ్రిని రాయి-రప్పల్లో ఉన్నారని అన్న కారణంగా మనుష్యులకు ఎటువంటి పరిస్థితి ఏర్పడింది! మెట్లు దిగుతూనే వచ్చారు. ఆ సంపూర్ణ నిర్వికారులు ఎక్కడ, ఈ సంపూర్ణ వికారులు ఎక్కడ. ఎవరైతే కల్పపూర్వము ఒప్పుకుని ఉంటారో, వారే ఈ విషయాలను ఒప్పుకుంటారు. ఎవరు వచ్చినా వారికి తండ్రి ఆజ్ఞను తెలియపర్చడము మీ బాధ్యత. మెట్ల చిత్రంపై అర్థం చేయించండి. అందరిదీ ఇప్పుడు వానప్రస్థావస్థ. అందరూ శాంతిధామానికి, సుఖధామానికి వెళ్తారు. ఎవరైతే ఆత్మను బుద్ధియోగ బలంతో సంపూర్ణ పవిత్రంగా చేసుకుంటారో, వారు సుఖధామంలోకి వెళ్తారు. భారత్ యొక్క ప్రాచీన యోగం కూడా మహిమ చేయబడింది. తప్పకుండా నేను మొట్టమొదట వచ్చాను, ఇప్పుడు మళ్ళీ తిరిగి వెళ్ళాలి అని ఆత్మకు ఇప్పుడు స్మృతి కలుగుతుంది. మీకు మీ పాత్ర గుర్తుకొస్తుంది. ఎవరైతే ఈ కులంలోకి రారో, వారికి - తాము పవిత్రంగా అవ్వాలి అన్నది కూడా గుర్తుకు రాదు. పవిత్రంగా అవ్వడానికే శ్రమించాల్సి ఉంటుంది. తండ్రి అంటారు - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మాజీతులుగా అవుతారు, ఒకవేళ సోదరీ-సోదరులుగా భావించినట్లయితే దృష్టి మారిపోతుంది. సత్యయుగంలో దృష్టి అశుద్ధంగా ఉండదు. తండ్రి అర్థం చేయిస్తూ ఉంటారు - పిల్లలూ, మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి - నేను సత్యయుగ దేవతనా లేక కలియుగ మానవుడినా అని. పిల్లలైన మీరు చాలా మంచి-మంచి చిత్రాలు, స్లోగన్లు మొదలైనవి తయారుచేయాలి. ఒకరేమో - మీరు సత్యయుగానికి చెందినవారా లేక కలియుగానికి చెందినవారా అని అడగాలి, మళ్ళీ ఇంకొకరు ఇంకొక ప్రశ్న అడగాలి, ఈ విధంగా సందడి చేయాలి.

పతితులను పావనంగా తయారుచేయడానికి తండ్రి శ్రీమతాన్ని ఇస్తారు. అంతేకానీ వ్యాపారాలు మొదలైనవాటి గురించి నాకేమి తెలుసు. మీరేమో - మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే మార్గాన్ని వచ్చి చూపించండి అని తండ్రిని పిలిచారు, నేను వచ్చి అది తెలియజేస్తాను. ఇది ఎంత సింపుల్ (సాధారణమైన) విషయము. మన్మనాభవ అన్న ఈ సూచన కూడా ఎంతో సహజమైనది. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి. అర్థం తెలియని కారణంగా గంగను పతిత-పావనిగా భావించారు. పతిత-పావనుడు తండ్రే. ఇప్పుడు ఇది అందరి వినాశన సమయము. లెక్కాచారాలను సమాప్తం చేయించి తిరిగి తీసుకువెళ్తారు. తండ్రి అర్థం చేయించినప్పుడు అర్థం చేసుకుంటారు కూడా, కానీ భాగ్యంలో లేకపోతే కింద పడిపోతారు. సోదరీ-సోదరులుగా భావించండి, అప్పుడు ఆశుద్ధ దృష్టి వెళ్ళదు అని తండ్రి అంటారు. కొందరికి కామము అనే భూతము, కొందరికి లోభమనే భూతము వస్తుంది, ఎప్పుడైనా మంచి ఆహారము (భోజనము) చూస్తే అటువైపుకి ఆసక్తి వెళ్తుంది. శెనగలవాడిని చూస్తే, అవి తినాలని మనసు కలుగుతుంది. మళ్ళీ తిన్నారంటే, అపరిపక్వంగా ఉన్న కారణంగా త్వరగా దాని ప్రభావం పడుతుంది. బుద్ధి భ్రష్టమైపోతుంది. మాతాపితలు, అనన్యులైన పిల్లలు ఎవరికైతే సర్టిఫికెట్ ను ఇస్తారో వారిని ఫాలో చేయాలి. యజ్ఞం నుండి ఏది లభిస్తే అది మధురమైనదిగా భావించి స్వీకరించాలి. నాలుకను చంచలంగా చేసుకోకూడదు. యోగము కూడా కావాలి. యోగము లేకపోతే - ఫలానా వస్తువును తినాలి, లేకపోతే రోగగ్రస్తులుగా అవుతాము అని అంటారు. మనం దేవతలుగా అయ్యేందుకు వచ్చాము అని బుద్ధిలో ఉండాలి. ఇప్పుడు మనం తిరిగి ఇంటికి వెళ్ళాలి. మళ్ళీ చిన్న బాలునిగా అయి తల్లి ఒడిలోకి వస్తాము. తల్లి యొక్క ఆహార పానీయాలు ఏవైతే ఉంటాయో, దాని ప్రభావము శిశువుపై కూడా

పడుతుంది. అక్కడ ఈ విషయాలేవీ ఉండవు. అక్కడ అంతా ఫస్ట్ క్లాస్ గా ఉంటుంది. మన కోసము మన తల్లి కూడా ఫస్ట్ క్లాస్ ఆహారాన్ని స్వీకరిస్తారు, అది మన కడుపులోకి వస్తుంది. అక్కడ అంతా ఫస్ట్ క్లాస్ అయినదే ఉంటుంది. జన్మించడంతోనే ఆహార-పానీయాలు అన్నీ శుద్ధంగా ఉంటాయి. కావున ఇటువంటి స్వర్గంలోకి వెళ్ళేందుకు ఏర్పాట్లు చేయాలి. తండ్రిని స్మృతి చేయాలి.

తండ్రి వచ్చి రిజ్యువినేట్ (పునర్జీవించేలా) చేస్తారు. ఆ మనుష్యులైతే కోతి యొక్క గ్రంథులను మనుష్యులలో వేస్తారు, మేము యవ్వనంగా అవుతాము అని భావిస్తారు. ఎలాగైతే కొత్త గుండెను పెడతారు. తండ్రి ఏమీ గుండెను పెట్టరు. తండ్రి వచ్చి చేంజ్ (పరివర్తన) చేస్తారు. మిగిలినదంతా సైన్సు. బాంబులు మొదలైనవి తయారుచేస్తారు. ఇవి ప్రపంచాన్నే అంతం చేసే వస్తువులు. బుద్ధి తమోప్రధానంగా ఉంది కదా. ఇది కూడా నిశ్చితమయ్యే ఉంది అని వారు సంతోషిస్తారు. బాంబులు తప్పకుండా తయారవ్వాల్సిందే. కడుపులో నుండి ముసలాలు వెలువడ్డాయని, ఆ తర్వాత ఇది జరిగింది అని శాస్త్రాలలో వ్రాయబడి ఉంది. ఇవన్నీ భక్తి మార్గపు విషయాలని ఇప్పుడు తండ్రి అర్థం చేయించారు. రాజయోగాన్ని నేనే నేర్పించాను. అదంతా ఒక కథ, దానిని వింటూ-వింటూ ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు తండ్రి సత్యమైన సత్యనారాయణ కథను, మూడవ నేత్రము యొక్క కథను, అమరనాథుని కథను వినిపిస్తున్నారు. ఈ చదువు ద్వారా మీరు ఈ పదవిని పొందుతారు. అంతేకానీ శ్రీకృష్ణుడు మొదలైనవారెవరూ లేరు, వారు స్వదర్శన చక్రంతో అందరినీ హతమార్చినట్లుగా చూపించారు. నేనైతే కేవలం రాజయోగాన్ని నేర్పించి పావనంగా తయారుచేస్తాను. నేను మిమ్మల్ని స్వదర్శన చక్రధారులుగా తయారుచేస్తాను. వారేమో శ్రీకృష్ణుడికి చక్రము మొదలైనవాటిని చూపించారు. స్వదర్శన చక్రాన్ని ఎలా తిప్పుతారు? ఇదేమైనా గారడి యొక్క విషయమా. ఇదంతా నిందించినట్లే కదా. అది కూడా అర్ధ కల్పం నడుస్తుంది. ఇది ఎంత అద్భుతమైన డ్రామా. ఇప్పుడు చిన్నవారు-పెద్దవారు అందరిదీ వానప్రస్థావస్థ. ఇప్పుడు మనం తిరిగి వెళ్ళాలి కావున తండ్రిని స్మృతి చేయాలి. ఇంకేదీ గుర్తుకు రాకూడదు. ఇటువంటి అవస్థ ఉన్నప్పుడే ఉన్నతమైన పదవిని పొందగలుగుతారు. నా రిజిస్టర్ ఎంతవరకు సరిగ్గా ఉంది అని మీ హృదయాన్ని ప్రశ్నించుకోవాలి. రిజిస్టర్ ద్వారా - రెగ్యులర్ గా చదువుతున్నారా లేదా అని వారి నడవడిక గురించి తెలుస్తుంది. కొందరు అబద్ధం కూడా చెప్తారు. తండ్రి అంటారు - నిజం చెప్పండి, నిజం చెప్పకపోతే మీ రిజిస్టరే పాడైపోతుంది. భగవంతుడితో పవిత్రంగా అవుతాము అని ప్రతిజ్ఞ చేసి మళ్ళీ దానిని ఉల్లంఘిస్తే మీ పరిస్థితి ఏమవుతుంది. వికారాలలో పడినట్లయితే ఆట సమాప్తమైపోతుంది. మొదటి నంబరు శత్రువు దేహాభిమానము, ఆ తర్వాత కామము, క్రోధము. దేహాభిమానంలోకి రావడం వలనే వృత్తి పాడవుతుంది, అందుకే తండ్రి అంటారు - దేహీ-అభిమానీ భవ. వీరే అర్జునుడు కదా. అది శ్రీకృష్ణుని ఆత్మయే. అర్జునుడు అన్న పేరేమైనా ఉందా, ఎవరిలోకైతే ప్రవేశిస్తారో వారి పేరు మారుతుంది. ఈ వృక్షము మొదలైనవి మీ ఊహ అని మనుష్యులు అంటారు. మనుష్యులు ఏదైతే ఊహిస్తారో, అది కనిపిస్తుంది.

ఇప్పుడు మనం వెళ్ళి స్వర్గంలో చిన్న పిల్లలుగా అవుతాము, అప్పుడు నామ, రూప, దేశ, కాలాలన్నీ కొత్తగా ఉంటాయి అని పిల్లలైన మీకు ఎంతో సంతోషం ఉండాలి. ఇది అనంతమైన డ్రామా. ఇది తయారై తయారవుతున్న డ్రామా. ఇది జరగాల్సిందే అన్నప్పుడు మనం ఎందుకు చింతించాలి? డ్రామా రహస్యము ఇప్పుడు పిల్లలైన మీ బుద్ధిలో ఉంది. దీని గురించి బ్రాహ్మణులైన మీకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు. ప్రపంచంలో ఈ సమయంలో అందరూ పూజారులుగా ఉన్నారు. ఎక్కడైతే పూజారులు ఉంటారో, అక్కడ పూజ్యులు ఒక్కరు కూడా ఉండరు. పూజ్యులు సత్య, త్రేతాయుగాలలోనే ఉంటారు. కలియుగంలో పూజారులు ఉంటారు, మరి మిమ్మల్ని మీరు పూజ్యులుగా ఎలా పిలిపించుకోగలరు? దేవీ-దేవతలే పూజ్యులుగా ఉంటారు. మనుష్యులు పూజారులు. పావనులుగా అవ్వాలనుకుంటే నన్నొక్కరినే స్మృతి చేయండి అన్న ముఖ్యమైన విషయాన్ని తండ్రి అర్థం చేయిస్తారు. డ్రామా అనుసారంగా ఎవరు ఎంత పురుషార్థం చేసి ఉంటారో, అంతే చేస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తమ చదువు యొక్క రిజిస్టర్ ను పెట్టుకోవాలి. నాకు సోదర దృష్టి ఎంతవరకు ఉంటుంది? నా స్వభావము దైవత్వం కలదిగా తయారయ్యిందా? అని తమ చార్టును చూసుకోవాలి.

2. తమ నాలుకను ఎంతో నియంత్రణలో పెట్టుకోవాలి. నేను దేవతగా అవుతున్నాను కావున ఆహార పానీయాలపై ఎంతగానో అటెన్షన్ పెట్టాలి అని బుద్ధిలో ఉండాలి. నాలుక చంచలం అవ్వకూడదు. మాతాపితలను ఫాలో చేయాలి.

వరదానము:- పరిశీలించే శక్తి ద్వారా తండ్రిని గుర్తించి అధికారిగా అయ్యే విశేష ఆత్మా భవ

బాప్ దాదా పిల్లలు ప్రతి ఒక్కరి విశేషతను చూస్తారు, సంపూర్ణంగా అవ్వకపోయినా, పురుషార్థులైనా కానీ ఏ విశేషతా లేని పిల్లలైతే ఒక్కరు కూడా లేరు. మొట్టమొదటి విశేషత ఏమిటంటే - కోట్లలో కొద్దిమంది యొక్క లిస్టులో ఉన్నారు. తండ్రిని గుర్తించి 'నా బాబా' అని అనటము మరియు అధికారులుగా అవ్వటము, ఇది కూడా బుద్ధి యొక్క విశేషత, పరిశీలించే శక్తి ఉంది అని అర్థము. ఈ శ్రేష్ఠ శక్తియే విశేష ఆత్మగా తయారుచేసింది.

స్లోగన్:- శ్రేష్ఠ భాగ్యపు రేఖను దిద్దే కలము - శ్రేష్ఠ కర్మ, అందుకే ఎంత కావాలంటే అంత భాగ్యాన్ని తయారుచేసుకోండి.